సమాజం
సంకుచిత భావాలకు
బలయిపోయిన
అబల వేదన!

# దేముడు దిగిరా

రాగతి రమ
కథ

మేఘమాల ఏడుస్తూ వుంది. వెక్కి వెక్కి ఏడుస్తూ వుంది. హఠాత్తుగా ఆమెలో కసి ముంచుకొచ్చింది. దేవుడూ దిగిరా...దిగిరా దేవుడూ ఈ మనుష్యుల నాలుకలు తెంపై కుత్తుకలు కోసై—సముద్రం పొంగిపోయి-వూరు తుచుడు పెట్టుకు పోనీ భూమి బద్దలై మనుష్యులంతా సమాధి అయిపోనీ దావాగ్నిలో వీళ్ళంతా మండి మసైపోనీ నువ్వు రావాలి దేవుడూ రావాలి ఒక అబద్దాన్ని నరికేయాలి. ఒక నిజానికి జీవం పోయాలి. అబద్ధానికి రంగులు పులిమి ప్రచారం చేసే నికృష్టుల్ని మూగవాళ్ళని చేయాలి నిర్జీవమై పోతున్న నిజానికి ప్రాణం పోసి బ్రతికించు నీకు కోటి కోటి దండాలు దేముడూ దిగిరా —దిగిరా దేముడూ....నేను అబలను కాను దేవుడూ సబలను అందుకే బ్రతికున్నాను. పూనకం వచ్చిన మనిషిలా లేచి బాల్కనీలోకి వచ్చింది. ఎదురుగా చేరువగా వున్న సముద్రం మేఘమాలను జాలిజాలిగా చూస్తుంది. బాల్కనీని తాకుతూవున్న ఎర్ర పూల చెట్టొకటి. కదలిక మర్చిపోయి విచారంగా చూస్తూ వుంది. మబ్బుపట్టిన ఆకాశం బాధను భరించలేక కన్నీరు కార్చడం మొదలు పెట్టింది.

అప్పుడు వినిపించిందో విజిల్. మేఘమాల చూసింది గేటువేపు. ఎవడో నిలబడి కన్నుకొడుతూ చెయ్యి వూపుతున్నాడు. వాడు ఎవడో మేఘాలకు తెలీదు. వాడు ఎందుకు అలా అంటున్నాడో మేఘమాలకు తెలుసు. అంతేకాదు బస్టాపులో, బస్సులో. మార్కెట్టులో, ఆఫీసులో, సినిమాహాల్లో



మరో దగ్గిర మరో దగ్గిర ఎవరెవరో ' ఉండదు. అప్పుడికేరా "ఏ ప్రియుడూ
మనుష్యులు ఏమేమి కూతలు కూస్తారో నో కులకనందికి."
కూడా తెలుసు. "ఆఫీసు ప్రియుడు ఒప్పుకుంటాడ్రా"
రోడ్డుమీద నడుస్తుంటే "ఎక్కడికిరా?' .

''వూర్లో అందరితోనూ నీకు ఏఫైర్స్‌రా ?''

''కాదంటా(్రనా నేను''!

''ఎప్పుడో ఒదిలేసారా అన్నీ''.

మూడో వాడికి అర్థం కాక ''అసలు ఏమి(్రటా''?అడిగితే పెద్దస్టోరీ ఇదిగో మన ముందు నడిచి వెళ్ళుతూ వుందే వన్నెల విసనక్క(్రర దీని గురించే పెద్ద స్టోరీ.....

గొంతు తగ్గించి స్టోరీ చెప్పడం—నవ్వులు.

ఈ మాటలు మేఘమాల గుండెను ఎప్పుడో రం(్రధం చేసాయి. అయినా ఆమె అనుకుంటుంది ఆత్మహత్య చేసుకోను నేను సబలను ఎవడో ఏదో అన్నాడని నేను ఏడవను నేను సబలను. నన్ను చూసి నవ్వారని నేను పరిగెట్టి పారిపోను నేను సబలను.

ఒక్కొక్కసారి ఆమె ఏడుపొచ్చినపుడు మా(్రతం అనుకుంటుంది నేను అబలను.

మేఘమాల ఒక ఆఫీసులో టైపిస్టు. మేఘమాలకు తల్లీ వుందీ, తం(్రడీ వున్నాడు. ఆయనకు ఒంట్లో బాగోదు. అంచేత ఇంట్లోనే వుంటారు. ఆయన పెద్దకొడుకు, చిన్నకొడుకు కన్నవార్ని వదిలేసి ఎప్పుడో దూరదేశాలకు పారిపోయి స్థిరపడిపోయారు. అంచేత సంసార భారం మేఘమాల మోస్తూ వుంది. మేఘమాలకు అందం వుంది. మంచి మనసుంది. మంచితనం పట్ల (్రపేమా అభిమానం వుంది. అటువంటి మేఘమాల ఒక వలలో చిక్కుకుంది. వల విసిరింది ఆ కంపెనీ జనరల్ మేనేజర్ రావు.

రావుగారు పొడుగ్గా భారీగా వుంటారు. బాగా డబ్బుంది, 55 సంవత్సరాల వయస్సుంది, అందంలేని భార్యుంది. పిల్లలు లేరనే చింత వుంది, తాగు అలవాటు లేదుగాని అందాలను అందుకునే హాబీ మా(్రతం వుంది.

మేఘమాలను చూడగానే ఈ పిట్ట చాలా అందమైంది అనుకున్నాడు రావు. ఈ పిట్టను పొందలేని జీవితం వ్యర్థం అనుకున్నాడు. రెండు మూడుసార్లు పలకరించినట్లు చేసి ఈ పిట్ట అందరి పిట్టల్లాంటిది కాదని తెలుసుకున్నాడు.

ఆ అందాన్ని చూస్తుంటే మా(్రతం పొందాలనే పట్టుదల ఎక్కువైంది. ఆ పట్టుదల ఒక్కోసారి అశాంతిని కూడా కొనితెచ్చింది, అందుకే తన కుడిభుజం కంపెనీ ఎకౌంటెంట్ (్రపదీప్‌ని కదిపాడు రావు.

''అమ్మో అది గట్టిపిట్ట సార్'' అన్నాడు (్రపదీప్.

''అటువంటి పిట్టను పెళ్ళి చేసుకుంటే''

''ఆ పిట్టమీద ఎంత (్రపేముందో పెళ్ళి చేసుకుంటానని చెబుతేనే తెలిసిపోతూ వుంది సార్ (్రపొసీడ్ సార్'' ముందు మీరు కదపండి తర్వాత కాదంటే నేను చూసుకుంటాను.'' (్రపదీప్ హామీ ఇచ్చాడు. అప్పటికి నెలరోజుల నుండి అర్జెంటు పనంటూ రా(్రతి ఆరుగంటల వరకు వుంచేస్తున్నాడామెను ఆఫీసులో.

ఆ రోజు కూడా 6 గంటలైంది పని

పూర్తయ్యేటప్పటికి మేఘమాలకు. సంతకాల కోసం మేనేజరు రూంలోకి వెళ్ళింది. ''రా మేఘమాలా'' కూర్చో రావు నవ్వుతూ చూశాడు. మేఘమాల కూర్చుంది. మనిషి మంచివాడే చూపులు బాగోవు అదే తనకు నచ్చనిది మేఘమాల కళ్ళు వాల్చుకుని కూర్చుంది. మేఘమాలా నాకు అన్నీ వున్నాయి. పిల్లలు లేరు అదే నాకు అశాంతి, నా భార్య నన్ను మళ్ళీ పెళ్ళి చేసుకోమంది. కాని నాకటువంటి ఉద్దేశ్యం కలగలేదు. కాని నిన్ను చూసిన తర్వాత మేఘమాల నా ఉద్దేశ్యం మార్చుకున్నాను.

మేఘమాల బిత్తరపోయింది. మేఘమాలా ఐ లవ్‌యూ...ఐలవ్‌యూ నేను నిన్ను పెళ్ళి చేసుకుంటాను మేఘమాలా. రావు లేచాడు. మేఘమాల భయంగా లేచి నిలబడి చెప్పింది ''నాకా ఉద్దేశ్యం లేదు సార్. ''లేకపోతే తెచ్చుకో'' దగ్గిరగా వచ్చాడు రావు.

నాకీ పెళ్ళే ఇష్టం లేదు సార్.''

''నిన్ను ఇప్పుడే రేప్ చేస్తే'' అంతే మాట పూర్తిగా కాకముందే రావుని ఒక్క తోపుతోసి పరిగెత్తింది. ఆ తోపుకి కుర్చీలో దభీమని పడ్డాడు రావు. నిశ్శబ్దంగా వున్న ఆ ఆఫీసులోంచి గాభరాగా వస్తున్న మేఘమాలకు ఎదురు వచ్చాడు ప్రదీప్.

ఆమె మొఖం చూడగానే అర్థం అయింది.

కమాన్ మేఘమాలా ఇంటి దగ్గర డ్రాప్ చేస్తాను రండి. పిచ్చిదానిలా మేఘమాల అతని స్కూటర్ వెనక ఎక్కి కూర్చుంది. 5 నిమిషాల్లో ప్రదీప్ ఇంటి ముందాగింది స్కూటర్, కొంచెం టీ తీసుకుని వెళ్ళుదురుగాని రండి మేఘమాలా ఇద్దరూలోనికొచ్చారు ఫ్లాస్కులో టీ కప్పులో పోసి ఆమె ముందుకు తోసాడు. ఆమె తాగింతర్వాత చెప్పాడు, ''రావుగార్ని పెళ్ళి చేసుకుంటే నీ జీవితం బంగారుబాట.'' తెలివితప్పిన మనిషిలా వున్న మేఘమాల స్పృహ వచ్చినట్టు లేచినిలబడింది.

మీకెలా తెలుసు ఓహో వాడి చెమ్చా

## ఆయన



''సారీ అండీ ''చీకట్లో మా ఆవిడేమో అనుకొని...న
గాడు నారాయణ.

''ఫరవాలేదండీ, మా ఆయనేమో, అనుకుని తిట్టబో
యానంతే! తక్కున అంది అలివేలు.

–కె. వెంకట రామారెడ్డి (కొమరిపాలెం)

కదూ.

ఛస్తే నాకీ పెళ్ళి ఇష్టం లేదు.''

ప్రదీప్ దగ్గిరగా వచ్చి చెప్పాడు. సరే నీ ఇష్టమైన వాడ్ని చేసుకో మేఘమాలా కాదన ం కాని రావుగారు నీ గురించి పిచ్చివాడైపోతు న్నారు. ఒక్కసారి ఒక్కరోజు మూడోకంటి కి కనిపించకుండా ఏర్పాట్లన్నీ నేను చేస్తాను ఆయనతో గడపాలి బస్ అంతే. కావలసినం త డబ్బు. ''ప్రదీప్ చెంప పేలిపోయింది. ''నీతిలేని మనిషీ నీదీ ఒక బ్రతుకేనా....ఆ ఫీసులో నీ గురించి, రావు గురించి అందరికీ చెప్తాను. అందరూ నీ మొఖం మీద ఉమ్మేటట్లు చేస్తాను ఛీ ...వెళ్ళిపోయింది మేఘమాల.

సోమవారం ఆఫీసులో అడుగుపెట్టగానే అర్థం అయింది మేఘమాలకు. అందరూ తన గురించే మాట్లాడుకుంటున్నారు. నీచ మైన పని చేసిన మనిషిలా తననే చూస్తున్నా రు. ''నల్లని వన్నీ నీళ్ళు కావు తెల్లనివన్నీ పాలు కావు'' జలజ అంది లక్ష్మితో.

''అమ్మో! ఎంత కాలం నుండీ సాగుతు ందో ఈ గ్రంథం'' గోపాల్ అన్నాడు ప్యూన్ వీరన్నతో.

నాకు తెలుసు సార్ రెండేళ్ళనుండీ...'' వీరన్న నవ్వుతూ అంటున్నాడు.''

''ఏమిటి మేనేజర్ వాడుకొని వదిలేసా డా పెళ్ళిమాట ఎత్తేటప్పటికి'' పక్క సెక్షన్ సీత అంది.

''కాదట ఇదే పెళ్ళి మాట ఎత్తొద్దూ ఇలాగే వుందాం అందట'' జలజ అంది.

మేఘమాలకు తల తిరిగిపోతూ వుంది. ఎంత కట్టుకథ అల్లావ్ ప్రదీప్ పళ్ళు కొరుక్కుంది.

రిజైన్ లెటర్ పట్టుకొని మేనేజరు గదిలోకి వెళ్ళింది.

''ప్రియుడి కోసం ఆత్రుత'' ఎవరో అన్నారు. ఫక్కున నవ్వులు వినిపించాయి.

''నువ్వు రిజైన్ చేసే నేను వూరుకుం టానా....'' రావు నవ్వాడు నీకు టైం ఇస్తున్నాను రెండునెల్లు నేను బోంబే బ్రాంచ్ లో వుంటాను. ఈలోగా మన పెళ్ళి గురించి ఆలోచించు నవ్వుకున్నాడు రావు.

అసహ్యంగా బైటికొచ్చింది మేఘమాల.

ఆ సాయంత్రం దూసుకుంటూ వచ్చిన మేఘమాలను చూసి ''స్వాగతం కుమారి మేఘమాల గారికి సుస్వాగతం'' అన్నాడు ప్రదీప్. ఆమె మనసు మహాసముద్రంలా పొంగింది. చెంపమీద కొట్టాలని చాచిన ఆమె చేతిని కొండ చిలువలా పట్టుకున్నాడు ప్రదీప్.

''నీ మీద ఉమ్మేటట్లు చేసాను. నీ పరువు ఆఫీసులో గంగపాలైంది.''

''నేను రిజైన్ చేస్తున్నాను.''

''నువ్వు చేసినా ఎక్కడి కెళ్ళినా నీకీ పరిస్థితి తేగలను మర్యాదగా రావుగారికి లొంగిపో''.

''నీ పెళ్ళాన్ని పంపు.''

ప్రదీప్ కళ్ళు ఎర్రబడ్డాయి. వూరు వూరంతా కోడై కూసేటట్లు చేస్తాను.''

''నీ పెళ్ళాం గురించి కూడా నేను అలాగే ప్రచారం చేస్తాను.''

నోర్ముయ్ గూండాల్లాంటి యూనివ ర్శిటీ స్టూడెంట్లు తెలుసునాకు వాళ్ళు నీ చిటికెన వేలైనా ముట్టుకోరు జస్ట్ బరితెగిం

చిన ఆడదానివని ప్రచారం చేస్తారంతే.

"జనం నమ్మరు నమ్మరు" దుఃఖంతో ఆర్జింది మేఘమాల.

"జనం గొర్రెలు గొర్రెలు నమ్ముతారు' అన్నాడు ప్రదీప్.

మేఘమాల ఇంటికి రాగానే తల్లీ తండ్రీ సంతోషంతో చెప్పారు; నిన్ను చూసుకోవడానికి పెళ్ళి వారు వస్తున్నారమ్మా. అబ్బాయి హైద్రాబాద్‌లో మంచి ఉద్యోగంలో వున్నాడు. ఆ క్షణంలో పెళ్ళి చేసుకుంటేనే బాగుణ్ణు అనిపించింది "మీ ఇష్టం" అంది నవ్వి.

మర్నాడు బస్సుస్టాపులో కాలేజీ స్టూడెంట్లు మేఘమాలను చూడగానే బూతులు అందుకున్నారు. "పాపం వాడుకొని వదిలేసాడ్రా" "అయినా ఫర్వాలేదురా చాలా మంది వున్నారు వాడికి."

ఇప్పుడు ఆఫీసుకెళ్ళి అక్కడ నుండి ఎవడి పక్కలోకో.

"ఒరే ఎంతమందిరో నీకు"

నాకు లెక్కేమిటి గురూ ఎవ్వరైనా ఎప్పుడైనా ఐయాం రెడీ.

"రేటెంత గురూ.....?"

"తర్వాత చెబుతా....?"

"ట్రై చేయమంటావా?" నవ్వులు పగలబడి.

మేఘమాల ఏడుస్తూ వుంది లోలోన. మేఘమాల బింకంగా వుంది పైపైన. మేఘమాల హృదయం చితికి వుంది లోలోన. పొగరుగా వుంది పైపై న.

ఆఫీసులో బూతులు, బస్సుస్టాపులో బూతులు, బస్సులో బూతులు, మార్కెట్టులో బూతులు, హోటల్లో బూతులు, స్టూడెంట్ల బూతులు, షాపులో అమ్మేవాళ్ళ బూతులు, రోడ్డుమీద బలాదూర్‌గా తిరిగే వాళ్ళ బూతులు, కిళ్ళీబడ్డీల దగ్గర చేరే వాళ్ళ బూతులు, పండ్లబళ్ళ వారి బూతులు, రిక్షావాళ్ళ బూతులు, ఆటోవాళ్ళ బూతులు మేఘమాలను చూడగానే ఎవరు నోరువిప్పినా బూతులే తిరుగుబోతు ఎందరినో

# 270 భాషలు

జర్మన్ దేశస్థుడైన "డా. హెరాల్డ్ స్క్వల్జ్" ప్రపంచ వ్యాప్తంగా వున్న 270 భాషలు నేర్చుకున్నాడట. ఐక్యరాజ్యసమితికి చెందిన అనువాద విభాగంలో ఫ్రాన్సుకి చెందిన "గార్గస్ స్క్రిమిత్ అను బహుభాషావేత్త 66 భాషల్లో అనువాదం చేయగలడు.



డాక్టర్ ఆళ్ళ

మార్చింది. ఎవడితోనో ఒకడితో కులకడమే దానిపని. ఛీఛీ సిగ్గులేని ఆడది ఆడజాతికే కళంకం.

మేఘమాలను పెళ్ళి వారు చూసి వెళ్ళారు. ముహూర్తాలు పెట్టుకుందాం అని రాసారు పెళ్ళివారు. మేఘమాలకు భయం పట్టుకుంది. పెళ్ళయిపోతుంది. తర్వాత అతనికి చెప్తారు ఎవరో తనగురించి హింస్తాడు లేకపోతే ఒదిలేస్తాడు. భగ్నమైన వైవాహిక జీవితాన్ని తలుచుకుని కుమిలిపోతుంది. వద్దు ఇలాగే సాగిపోనీ ఈ రైలుబండిని.

భగవంతుడు ఉన్నాడా మేఘమాల హత్య చేసుకోదు ఆ మనుష్యుల నాలుకలు వంకర్లు పోవాలి. మకిలిపట్టిన మనసులు మాడిమసై పోవాలి. దేవుడూ దిగిరా! భగవంతుడూ దిగిరా! ఈ జనాన్ని దీవించడాడిపో! ఈ నీచుల కుత్తుకలు కోసై! నాలుకలు తెంపై నిజాని ఈడ్చుకునిరా పూలవాన కురిపిస్తావు కదూ నా జీవితంపైన ఫ

రోజా మేఘమాల ప్రార్థన ఇది. ఆ రోజు కోసం తపించిపోతూ...కసికసిగా సబలగా కన్యగా కన్నులో ఆశలు నింపుకొని ఎదురుతెన్నులు చూస్తూ వుంది ఆమె ఆరోజు కోసం 'దేవుడూ దిగిరా అంటూ!!



డిజైన్: శిరు (జగిత్యాల)